# సంగారెడ్డి టౌన్ కింది బజార్ చెరువు కట్ట సుందరీకరణ పనుల కోసం పరిశీలించిన నిర్మల జగ్గారెడ్డి.

**500, రూ ,కోట్లతో చెరువునుం సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దేల ప్రణాళికలు.**
**త్వరలో సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా పనులకు శంకుస్థాపన.**

తెలుగు జ్యోతి న్యూస్ సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్ జూన్ 20 శనివారం.

సంగారెడ్డి పట్టణంలోని కింది బజార్ చెరువును రూపాయలు 500 కోట్లతో అభివృద్ధి చేసే దిశగా సంగారెడ్డి, టి జి ఐ ఐ సి చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి వేగం పెంచారు. సంబంధిత శాఖల అధికారులతో కలిసి శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. అన్ని అంగులతో కింది బజార్ చెరువును అభివృద్ధి ,చే పట్టాల్సిన పనుల గురించి ఈ సందర్భంగా చర్చించారు. కిలో మీటర్ నర (వన్ అండ్ ఆఫ్,) పొడవునా ఉన్నా చెరువు కట్టను అభివృద్ధి చేయడంతో పాటు, నెక్లెస్ రోడ్డు, పార్కులు ఏర్పాటు చేసే అంశంపై చర్చించారు. సంగారెడ్డి పరిసర ప్రాంతా ప్రజలతో పాటు, హైదరాబాద్ నుంచి వచ్చే వారికి ఆల్హాదం పెంచేలా కింది బజార్ చెరువును సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలని జగ్గారెడ్డి ఈ సందర్భంగా అధికారులకు సూచించారు.

**సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన..**
త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా కింది బజార్ చెరువు కట్ట పనులకు శంకుస్థాపన చేసేలా పనుల్లో వేగం పెంచాలని అవసరమైన అన్ని ప్రతిపాదనలు పూర్తి చేయాలని జగ్గారెడ్డి ఈ సందర్భంగా అధికారులకు సూచించారు. రెండేళ్లలో ఈ పనులన్నీ పూర్తి చేసే ప్రజలకు అలహాదాన్ని పంచేలా ఈ ప్రాంతాన్ని అందుబాటులోకి తేవాలన్నారు. చెరువు వద్దకు వెళ్లి పరిశీలించిన సమీక్ష నిర్వహించిన అనంతరం జగ్గారెడ్డి నిర్మల టీజీఐ ఐ సీ చైర్పర్సన్ సంబంధిత అధికారులతో కలిసి కింది బజార్ చెరువు కట్ట వద్దకు వెళ్లారు. అలుగు వద్ద ఉన్న ప్రభుత్వ భూమిని పరిశీలించారు. ఎక్కడెక్కడ ఏమేం పనులు చేయాలనే అంశంపై సందర్భంగా మాజీ ఎమ్మెల్యే టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జగ్గారెడ్డి అధికారులతో కలిసి పరిశీలించారు.



## శేరిలింగంపల్లిలో బీఎల్ఓలకు శిక్షణ కార్యక్రమం



**ఎన్నికల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణపై అవగాహన**

తెలుగుజ్యోతి శేరిలింగంపల్లి :20:

శేరిలింగంపల్లి జోన్ జోనల్ కమిషనర్ మరియు ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి నారాయణ్ అమిత్ ఐఏఎస్ ఆధ్వర్యంలో, శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని ఆల్విన్ సర్కిల్ పరిధిలో బూత్ లెవెల్ అధికారులకు (బిఎల్ఓలకు) శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఆల్విన్ కాలనీ సర్కిల్లోని అడ్డగుట్టలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎన్నికల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ ఐ ఆర్ )పై అధికారులకు వివరణాత్మకంగా శిక్షణ అందించారు. ఈ సందర్భంగా ఓటరు ధ్రువీకరణలో ఖచ్చితత్వం, ఎన్నికల జాబితాల సమర్థవంతమైన నిర్వహణ, క్షేత్రస్థాయి సమన్వయంతో ఎన్నికల ప్రక్రియను బలోపేతం చేయడంపై ప్రధానంగా దృష్టి సారించారు. ఈ కార్యక్రమంలో ఉప కమిషనర్తో పాటు సంబంధిత ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

# కుమ్మరిగూడెంలో విషాదం.. 8 ఆవులు, దూడ మృతి

**బాధిత రైతుకు ప్రభుత్వం తక్షణ న్యాయం చేయాలి: టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్**

తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జూన్ 20





కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని కుమ్మరిగూడ గ్రామంలో జరిగిన పశువుల మృతి ఘటన తీవ్ర విషాదాన్ని కలిగించిందని టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఘటన విషయం తెలుసుకున్న ఆయన గ్రామానికి చేరుకుని బాధిత రైతు రఘునందన్ను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా సంఘటనపై వివరాలు తెలుసుకున్న శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, రైతు రఘునందన్కు చెందిన 8 ఆవులు, ఒక దూడ మృతి చెందడం అత్యంత దురదృష్టకరమన్నారు. పశువుల మేతలో యూరియా కలవడంతో ఈ ఘటన చోటుచేసుకున్నట్లు ప్రాథమికంగా తెలుస్తోందని పేర్కొన్నారు. ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతు కుటుంబానికి జరిగిన నష్టం లక్షల్లో ఉందని, ప్రభుత్వం వెంటనే స్పందించి తగిన నష్టపరిహారం అందించాలని కోరారు. అలాగే ఈ ఘటనకు కారణమైన వారిని గుర్తించి చట్టపరంగా కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పశుసంపద రైతుల ఆర్థిక బలమని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్లు మాదారం నరసింహ గౌడ్, పీర్లగూడెం మాదవి గోపాల్ గౌడ్, అనిత శ్రీనివాస్ గౌడ్, సోమ్లా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## జన్ సంపార్క్ అభియాన్,, కార్యక్రమంలో రాజేశ్వరరావు దేశ్ పాండే.



తెలుగు జ్యోతి న్యూస్ జూన్ 20 సంగారెడ్డి స్టాప్ రిపోర్టర్.

ప్రధాని నరేంద్ర మోడీ గారి 12 ఏళ్ల సుపరిపాలనను పురస్కరించుకొని జన్ సంపార్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఈరోజు సంగారెడ్డి పట్టణంలో ప్రముఖ డాక్టర్లు విట్టల్ , డాక్టర్ మహేష్ ను కలిసి పరస్పర చర్చ సమావేశంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేశ్వరరావు దేశ్ పాండే, ఈ కార్యక్రమంలో పట్టభద్రుల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ డాక్టర్ , చిన్న మైల్ అంజిరెడ్డి, సంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, బిజెపి నాయకులు ఓదెల మాణిక్యరావు, వాసు, విజయ్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కొత్తూర్ లో జై భవాని పొదుపు సంఘం 18వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహణ



**473 మంది సభ్యులతో రూ.1.27 కోట్ల టర్నోవర్ సాధించిన సంఘం పాల్గొన్న అభ్యుదయ సమైక్య పాలమాకుల అధ్యక్షుడు బండ నర్సింహ**

తెలుగు జ్యోతి న్యూస్ షాద్‌నగర్ ప్రతినిధి జూన్ 20

సహకార స్ఫూర్తితో సభ్యులందరూ ఆర్థికంగా ఎదగాలన్నదే జై భవాని పొదుపు సంఘం లక్ష్యమని అభ్యుదయ సమైక్య పాలమాకుల అధ్యక్షుడు బండ నర్సింహ పేర్కొన్నారు. కొత్తూరు మున్సిపాలిటీ కేంద్రంలోని జై భవాని పొదుపు సంఘం కార్యాలయంలో సంఘం 18వ వార్షికోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. పొదుపు సంఘం అధ్యక్షురాలు సరగడ రోహిణి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి అభ్యుదయ సమైక్య పాలమాకుల అధ్యక్షుడు బండ నర్సింహ, ఉపాధ్యక్షుడు మైపాల్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు కె. నర్సింహ, చెన్నయ్య, సీఈఓ రమేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అతిథులను సంఘం ప్రతినిధులు శాలువాలతో సన్మానించారు. అనంతరం బండ నర్సింహ మాట్లాడుతూ, కేవలం 473 మంది సభ్యులతో కొనసాగుతున్న జై భవాని పొదుపు సంఘం రూ. 1.27 కోట్ల టర్నోవర్ సాధించడం విశేషమన్నారు. గత 18 ఏళ్లుగా సంఘం అభివృద్ధికి కృషి చేస్తున్న కమిటీ సభ్యులు, వ్యవస్థాపకుడు జాండగూడెం మంజూల సత్యనారాయణ సేవలను కొనియాడుతూ ప్రత్యేకంగా సత్కరించారు. సభ్యుల అవసరాలకు అనుగుణంగా రుణ సదుపాయాలు, మూడు రకాల బీమా పథకాలు, పిల్లల వివాహాల కోసం కళ్యాణ పథకం వంటి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు. సభ్యులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి సంఘం అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. జై భవాని పొదుపు సంఘం నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక జై భవాని పొదుపు సంఘం నూతన పాలకవర్గాన్ని అభ్యుదయ సమైక్య అధ్యక్షుడు బండ నర్సింహ సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా శ్రీనివాస్, ఉపాధ్యక్షురాలిగా జాండగూడెం మంజూల, కార్యదర్శిగా సరగడ రోహిణి, కోశాధికారిగా జాండగూడెం ఉమ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో పాత, కొత్త కమిటీ సభ్యులు, సంఘం సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డి



తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జూన్ 20

నందిగామ మండలంలోని అయ్యప్పస్వామి దేవాలయంలో మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్ప స్వామి దర్శనం అనంతరం ఆలయ అభివృద్ధి పనుల పురోగతిని పరిశీలించి, ఆలయ ఆవరణలో కొనసాగుతున్న నిర్మాణ పనుల గురించి గిరీష్ నాయర్ గురుస్వామిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి కార్యక్రమాలు భక్తులకు మరింత సౌకర్యవంతమైన వాతావరణాన్ని కల్పించేలా చేపడుతున్నట్లు పేర్కొన్నారు. దేవాలయ అభివృద్ధికి అవసరమైన సహకారం అందించేందుకు తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యాపారవేత్త రేగొండ రవీందర్ రెడ్డి, బంటారం సుదర్శన్ గౌడ్, ఏరోళ్ల శ్రీధర్ గౌడ్, శివకుమార్ తదితరులు పాల్గొని ప్రత్యేక పూజల్లో భాగస్వాములయ్యారు

## సంగారెడ్డి 21 22 తేదీల్లో మిషన్ భగీరథ నీటి సరఫరా నిలిపివేత.

తెలుగు జ్యోతి న్యూస్ జూన్ 20 సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్.



సంగారెడ్డి జిల్లా, సంగారెడ్డి మిషన్ భగీరథ పరిధిలోని భూసారెడ్డిపల్లి నుండి ఫిల్టర్ బెడ్ నుండి బుదేరా వరకు ఉన్న 1200 మి. మీ. ప్రధాన పైప్లైన్ లో లీకేజీ కారణంగా అత్యవసర మరమత్తు పనులు చేతులు చేపడుతున్నట్లు మిషన్ భగీరథ ఈ ఈ విజయలక్ష్మి తెలిపారు. ఈ మరమ్మత్తుల పనుల నేపథ్యంలో ఈనెల 21 22 తేదీల్లో మునిపల్లి , కోహిర్, జహీరాబాద్, జరా సంఘం, మొగుడం పల్లి, సదాశివపేట, కొండాపూర్, సంగారెడ్డి, కంది లలో నేటి సరఫరా నిలిపివేస్తున్నట్టు తెలిపారు.

## రైతులకు పంట బీమా పునరుద్ధరించాలి: పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి,

తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జూన్ 20



రాష్ట్రంలోని రైతులకు పంట బీమా సౌకర్యాన్ని తిరిగి అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేస్తూ షాద్‌నగర్ నియోజకవర్గ బీజేపీ సీనియర్ నాయకుడు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ డైరెక్టర్‌కు శనివారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రకృతి వైపరీత్యాలు, అకాల వర్షాలు, వర్షాభావ పరిస్థితులు, పంటల నష్టాలతో రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రైతుల ఆర్థిక భద్రత కోసం ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన (పీఎంఎఫ్‌బీవై)తో పాటు ఇతర పంట బీమా పథకాలను రాష్ట్రంలో సమర్థవంతంగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. గ్రామ స్థాయిలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించి పంట బీమా ప్రాముఖ్యతను రైతులకు వివరించాలని, బ్యాంకులు మరియు సంబంధిత శాఖలు పారదర్శకంగా వ్యవహరించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పంట నష్టపోయిన రైతులకు సకాలంలో బీమా పరిహారం అందే విధంగా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు. రైతుల భవిష్యత్తు భద్రతకు పంట బీమా అత్యంత కీలకమని పేర్కొన్న పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, ఈ అంశంపై ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హాజీపల్లి గ్రామ డిప్యూటీ సర్పంచ్ గంగాధర్, శ్రీనివాస్ చారి, బాలిరెడ్డి, భాస్కర్ పటేల్, కృష్ణ యాదవ్, ప్రభాకర్, గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు డిక్లరేషన్ ఏది? కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఏవి?

**అధికార కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు చేసిన సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్. రైతును నట్టేట ముంచుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇదేనా రైతు భరోసా?**

తెలుగు జ్యోతి న్యూస్ జూన్ 20 సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్.





సంగారెడ్డి జిల్లా, సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ప్రభుత్వ విధానాలపై తీవ్ర విమర్శలు చేశారు. రైతుల సమస్యలు, భూముల అంశం, వ్యవసాయ రంగ పరిస్థితులు, బి ఆర్ ఎస్ ప్రభుత్వ హాయంలో అమలు చేసిన పథకాలపై విస్తృతంగా మాట్లాడారు.

**సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ వాక్యాలు...**

క్యాబినెట్ సమావేశం అనంతరం మంత్రులు, రైతుల నడ్డి విరిచే రకంగా, ఆదార్యాన్ని నింపే విధంగా వారి రైతులకు ద్రోహం చేసేలా మాట్లాడుతున్నారని అన్నారు. అన్నపూర్ణగా ఎదిగిన రాష్ట్రంలో అన్నదాతలను అనాధలుగా మార్చే దుర్మార్గానికి కాంగ్రెస్ పార్టీ దిగజారిందని విమర్శించారు. కేంద్రం చెప్పిన కోటా వరకూ మాత్రమే పంటలు కొంటామని, రాష్ట్ర ప్రభుత్వం తరఫున అదనంగా ఒక గింజ కూడా కొనబోమని చెప్పడం రైతులకు మరణ శాసనం లాంటిది అన్నారు. వ్యవసాయాన్ని ఇప్పటికే సంక్షోభంలోకి నెట్టి రైతు బతుకులను చిన్నాభిన్నం చేశారని సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై ఆరోపించారు. పదేళ్లపాటు ధైర్యంగా బతికిన రైతును మళ్ళీ సమైక్య రాష్ట్రం నాటి కష్టాల్లోకి నెట్టాలని విమర్శించారు. తెలంగాణ తెలంగాణ సాధకులు, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు బంధువుగా రైతు కష్టాలు తెలిసిన నాయకుడిగా రాష్ట్రంలో అన్నదాతలకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా దేశానికే ఆదర్శంగా అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారని తెలిపారు. రాష్ట్రంలో 10 సంవత్సరాలు స్వర్ణ యుగంలా కేసీఆర్ పాలన సాగిందన్నారు. దశాబ్దాల చరిత్రలో ఏ పాలకుడు ఆలోచించని విధంగా రైతుబంధు పేరు పెట్టుబడి సహాయాన్ని ప్రవేశపెట్టి 11 విడతల్లో రూపాయలు 72 వేల కోటను నేరుగా రైతుల ఖాతాల్లో జమచేసి దేశంలో చరిత్ర సూచించారని పేర్కొన్నారు. రైతు కుటుంబానికి ఏమైనా జరిగితే రోడ్డున పడకూడదనే ఉద్దేశంతో రూపాయలు 5, లక్షల రైతు బీమా అమలు చేశామని చెప్పారు. 72 వేల కోట్లు, రైతు బీమాకు రూపాయలు 6,800 కోట్లు ఖర్చు చేసి రైతుల ఖాతాల్లో లక్ష కోట్లకు పైగా నేరుగా జమ చేసిన ఘనత బి.ఆర్.ఎస్ ప్రభుత్వాన్ని అన్నారు. స్వతంత్ర భారతదేశంలో తొలిసారిగా రైతులకు 24 గంటలు ఉచిత విద్యుత్ అందించి చరిత్ర సృష్టించామని తెలిపారు. రైతు కేంద్ర బిందువుగా సాగిన పాలన వల్ల తెలంగాణలో వ్యవసాయ విప్లవం వచ్చిందని, నెర్రెలు బారిన నేలలు పచ్చని మాగానిగా మారాయని అన్నారు. 20 14 కు ముందు వానకాలం, యాసంగి కలిపి కోటి 31 లక్షల ఎకరాల పంట విస్తీర్ణం ఉండగా, 2023 నాటికి అది రెండు కోట్ల 30 లక్షల ఎకరాలకు చేరిందన్నారు. అన్ని రకాల పంటలు ఉత్పత్తిలో తెలంగాణ దేశానికే ఫుడ్ బౌల్ ఆఫ్ ఇండియా గా మారిందన్నారు. కరోనా కష్టకాలంలో 7 వేలకు పైగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతు కల్లాల వద్దే ప్రతి పంటను చివరి గింజ వరకు కొనుగోలు చేసి రైతులకు అండగా నిలిచారని చెప్పారు. మొదట ద్వారా కు కేవలం వారి ధాన్యమే కాకుండా మొక్కజొన్న, జొన్న, శనగ, కందులు ,పెసలు, ఫ్లవర్ ,సోయాబీన్ వంటి పంటలను కూడా కొనుగోలు చేశామని గుర్తు చేశారు.రాహుల్ గాంధీ వరంగల్ డిక్లరేషన్ లో రైతులకు ఇచ్చిన హామీలు, అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని ఆరోపించారు. రాష్ట్రంలోని ప్రజల పక్షాన, రైతుల పక్షాన వారికి అండగా ఉంటూ వి ఆర్ ఎస్ పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. మళ్లీ కేసిఆర్ రావాలి, కెసిఆర్ వస్తేనే మా బతుకులు బాగుంటాయని ప్రజలు భావిస్తున్నారని అన్నారు. కెసిఆర్ పాలనలో తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయాలతో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. రేవంత్ రెడ్డి తెలంగాణ సొమ్మును ఢిల్లీకి పంపించడమే చేస్తున్నారని ఆరోపించారు. గతంలో ఓడిపోయిన వందల కోట్ల రూపాయల అభివృద్ధి నిధులు తీసుకొచ్చామని, ఆ నిధులను కూడా రద్దు చేశారని అన్నారు. కొత్తగా నిధులు తీసుకురాకుండా ప్రకటనకే పరిమిత వేయాలని విమర్శించారు. అక్రమాలు ఎక్కడ జరిగినా ఊరుకోమని, అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని, పేద ప్రజలను భయపెట్టి భూములు తీసుకోవడాన్ని సహించబోమని స్పష్టం చేశారు. ప్రజల పక్షాన నిరంతరం పోరాటం కొనసాగిస్తామని తెలిపారు.

ఈ మీడియా సమావేశంలో మాజీ సి డి సి చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, మాజీ గ్రంథాలయ చైర్మన్ పట్లోళ్ల నరహరి రెడ్డి, మాజీ సిడిసి చైర్మన్ విజేందర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యులు మనోహర్ గౌడ్, సంగారెడ్డి బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు చక్రపాణి, కొండాపూర్ మండలం బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు ఎం విటల్, ప్రధాన కార్యదర్శి పి గోవర్ధన్ రెడ్డి, కే శ్రీధర్ రెడ్డి బి ఆర్ ఎస్ నాయకులు, ఎంఐ సాబేర్ మాజీ కౌన్సిలర్, గోవర్ధన్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన విజయోత్సవ సభలు..

**విజయోత్సవ సభలో పాల్గొన్న ఎమ్మెల్యే కూన రవికుమార్ ....**

తెలుగు జ్యోతి న్యూస్ ఆమదాలవలస నియోజకవర్గం:







ఆముదాలవలస మున్సిపాలిటీ పరిధిలోని శారద కల్యాణ మండపంలో కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో శనివారం "రెండేళ్ల నమ్మకం" విజయోత్సవ సభను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ భారీ బహిరంగ సభకు స్థానిక శాసనసభ్యులు మరియు రాష్ట్ర పియుసి చైర్మన్ కూన రవికుమార్ ముఖ్య అతిథిగా హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ రెండేళ్ల కాలంలో సాధించిన అపూర్వ విజయాలను ప్రజలకు వివరించారు. ఎన్నికల వేళ ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీని నెరవేరుస్తూ, నమ్మకాన్ని నిలబెట్టుకున్నామని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను కూన రవికుమార్ ఈ వేదికపై నుంచి ప్రజలకు నివేదించారు. పేదరిక నిర్మూలన, మౌలిక వసతుల కల్పన, యువతకు ఉపాధి అవకాశాల పెంపునకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఆమదాలవలస నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందంజలో ఉంచడమే తమ లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు. ఈ భారీ విజయోత్సవ సభకు నియోజకవర్గ నలుమూలల నుంచి కూటమి నాయకులు, కార్యకర్తలు, మహిళలు స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చారు. సభకు విచ్చేసిన జనసందోహంతో శారద కల్యాణ మండపం ప్రాంగణమంతా కిక్కిరిసిపోయింది. ఈ కార్యక్రమంలో జిల్లా టీడీపి పార్లమెంటరీ పార్టీ అధ్యక్షులు మొదలవలస రమేష్ ,డిసిసిబి చైర్మన్ శివాల సూర్యనారాయణ,ఆంధ్రప్రదేశ్ మార్క్ ఫెడ్ డైరెక్టర్ ఆనెపు రామకృష్ణ నాయుడు, ఆమదాలవలస వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జనసేన ఇంచార్జి పేడాడ రామ్మోహన్, మండల అధ్యక్షులు మరియు కూటమి ముఖ్య నాయకులు కార్యకర్తలు ప్రజలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కొండాపూర్‌లో అక్రమ నిర్మాణాల రాజ్యం.. అధికారుల నిర్లక్ష్యం బహిర్గతం

**ఫిర్యాదులు చేసినా స్పందన లేదు**
**రాఘువేంద్ర, రాజరాజేశ్వరీ కాలనీల్లో నియంత్రణ లేకుండా భవనాల నిర్మాణం**

తెలుగుజ్యోతి శేరిలింగంపల్లి, (కొండాపూర్) :20 జూన్









కొండాపూర్ డివిజన్ పరిధిలోని రాఘువేంద్ర కాలనీ, రాజరాజేశ్వరీ కాలనీలలో అక్రమ నిర్మాణాలు కోకొల్లలుగా పెరుగుతున్నాయి. అధికారుల ఆదేశాలను పట్టించుకోకుండా బిల్డర్లు యథేచ్ఛగా నిర్మాణాలు కొనసాగిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదులు అందితే వెంటనే చర్యలు తీసుకుంటామని జీహెచ్ఎంసీ ఉన్నతాధికారులు చెబుతున్నప్పటికీ, వాటి అమలు మాత్రం కనిపించడం లేదని ప్రజలు వాపోతున్నారు. పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శిస్తున్నారు. హైటెక్ సిటీకి సమీపంలోని రాఘువేంద్ర కాలనీ సి బ్లాక్‌లో ప్లాట్ నంబర్లు 347, 450 మరియు రాజరాజేశ్వరీ కాలనీ మెయిన్ రోడ్‌లో ప్లాట్ నంబర్ 99 వద్ద రత్నదీప్ సూపర్ మార్కెట్ ఎదురుగా నిర్మిస్తున్న బహుళ అంతస్తుల భవనాలపై పలుమార్లు ఫిర్యాదులు చేసినా చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. అక్రమ నిర్మాణాల ప్రభావంతో కాలనీల్లో భూగర్భ జలాలు తగ్గిపోవడంతో బోర్లలో నీరు ఎండిపోతున్నాయి. దీంతో ట్యాంకర్లపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. పార్కింగ్ సౌకర్యం లేకుండా భవనాలు నిర్మించడం వల్ల రోడ్లపై వాహనాలు నిలిపివేయాల్సి రావడంతో ట్రాఫిక్ సమస్యలు తీవ్రతరం అవుతున్నాయి. అదేవిధంగా అధిక జనసాంద్రత కారణంగా డ్రైనేజీ వ్యవస్థ దెబ్బతిని, మురుగు నీరు రోడ్లపై పొంగిపొర్లుతూ దుర్వాసన వ్యాపిస్తోంది. దీంతో ప్రజల దైనందిన జీవనం ఇబ్బందికరంగా మారింది.

ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని అనుమతులకు మించి అదనపు అంతస్తులు నిర్మిస్తున్న వారిపై జీహెచ్ఎంసీ అధికారులు తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక కాలనీ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## నమో జంజీ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు రాజేశ్వరరావు దేశ్ పాండే.




తెలుగు జ్యోతి న్యూస్ జూన్ 20 సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్.

దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉంది. ఉద్యోగాలు వెతికే వారికి కాకుండా, ఉద్యోగాలు సృష్టించే ఆవిష్కర్తలుగా ఎరిగి, సబ్ కా సాథ్ సబ్ కా వికాస్, సబ్ క ఫయాజ్,, స్ఫూర్తితో రేపటి నాయకులుగా ముందుకు సాగాలని, నమో జన్ జి, కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేశ్వరరావు దేశ్పాండే.

ఈ కార్యక్రమంలో పట్టబదుల ఎమ్మెల్సీ అంజిరెడ్డి, సంగారెడ్డి బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, బిజెపి నాయకులు నరేన్ దేశ్ పాండే, ఓదెల మాణిక్యరావు, ప్రవీణ్ యాదవ్, విజయ్ కుమార్, గిరిధర్, శ్రీకాంత్ రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి, వాసు వాస నాయకులు వివిధ మోర్చా నాయకులు తదితరులు పాల్గొన్నారు

## గుడ్ మార్నింగ్ విత్ ఆమదాలవలస .. కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

తెలుగు జ్యోతి న్యూస్ ఆమదాలవలస నియోజకవర్గం



ఆమదాలవలస మున్సిపాలిటీ పరిధిలో నిర్వహించిన "గుడ్ మార్నింగ్ విత్ ఆముదాలవలస" కార్యక్రమంలో ఆమదాలవలస శాసనసభ్యులు, రాష్ట్ర పియుసి చైర్మన్ శ్రీ కూన రవికుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో పర్యటించి ప్రజలతో నేరుగా మాట్లాడారు. స్థానికంగా ఉన్న పారిశుధ్యం, తాగునీరు, డ్రైనేజీ, రహదారులు, వీధి దీపాలు వంటి సమస్యలను ప్రజల వద్ద నుంచి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి సంబంధిత మున్సిపల్ అధికారులకు తగిన సూచనలు చేశారు.ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, ప్రతి వార్డు అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తామని కూన రవికుమార్ తెలిపారు. ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుని త్వరితగతిన పరిష్కరించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో ఘనంగా "రిథమ్" కార్యక్రమం



**ప్రపంచంలోనే అతిపెద్ద జెంబే డ్రమ్ సర్కిల్‌తో గిన్నిస్ రికార్డు ప్రయత్నం**

తెలుగుజ్యోతి, గచ్చిబౌలి, జూన్ 20:

హైదరాబాద్‌లోని గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో శనివారం నిర్వహించిన "రిథమ్ -- వరల్డ్స్ లార్జెస్ట్ జెంబే డ్రమ్ సర్కిల్" కార్యక్రమం విశేషంగా ఆకట్టుకుంది. ప్రపంచంలోనే అతిపెద్ద జెంబే డ్రమ్ సర్కిల్‌ను ఏర్పాటు చేసి గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించేందుకు చేపట్టిన ఈ కార్యక్రమంలో సుమారు 2,000 మంది డ్రమర్లు ఒకే వేదికపై జెంబే డ్రమ్స్‌ను ఒకే లయలో వాయిస్తూ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

ది జెంబే సర్కిల్ వ్యవస్థాపకుడు, సీఈఓ సాయి కుమార్ యేలేశ్వరపు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి వేలాది మంది సంగీతాభిమానులు హాజరయ్యారు. సంగీతం ద్వారా సమాజంలో ఐక్యత, సానుకూలత, సామాజిక చైతన్యాన్ని పెంపొందించాలనే లక్ష్యంతో ఈ వేడుకను నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమానికి తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, ప్రముఖ గాయకుడు, సంగీత దర్శకుడు అనూప్ రూబెన్స్ ముఖ్య అతిథులుగా హాజరై నిర్వాహకులను అభినందించారు. ప్రపంచ రికార్డు ప్రక్రియను గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ అధికారిక అడ్జుడికేటర్ రిచర్డ్ స్టెన్నింగ్ పర్యవేక్షించారు. రికార్డు నమోదు కోసం అవసరమైన అన్ని నిబంధనలు, ప్రమాణాలను పాటించినట్లు నిర్వాహకులు వెల్లడించారు. ఈ కార్యక్రమం ద్వారా "సే నో టు డ్రగ్స్" అనే సామాజిక సందేశాన్ని కూడా ప్రజల్లోకి తీసుకెళ్లారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన జీవనశైలిని అవలంబించాలని, కళలు మరియు సృజనాత్మక రంగాల వైపు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సాయి కుమార్ యేలేశ్వరపు మాట్లాడుతూ, సంగీతం అనేది ప్రపంచవ్యాప్తంగా ప్రజలను కలిపే శక్తివంతమైన భాష అని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా సంగీత శక్తిని చాటడంతో పాటు సమాజానికి సానుకూల సందేశాన్ని అందించగలిగినందుకు ఆనందంగా ఉందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ సహకారంతో నిర్వహించిన ఈ భారీ కార్యక్రమం హైదరాబాద్‌కు మరో ప్రత్యేక గుర్తింపును తీసుకువచ్చిందని పలువురు అభిప్రాయపడ్డారు. వేలాది డ్రమ్స్ ఒకే లయలో మార్మోగిన ఈ వేడుక పాల్గొన్న ప్రతి ఒక్కరికీ చిరస్మరణీయ అనుభూతిని మిగిల్చింది.



